క్లుప్తంగా

కొనసాగుతున్న దీక్ష



దీక్షలో లప్పానాయక్ తండావాసులు

యాదగిరిగుట్ట రూరల్ : బస్వాపురం రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న తమకు నష్ట పరిహారం అందజేయాలని డిమాండ్ చేస్తూ లప్పానాయక్ తండావాసులు చేపట్టిన నిరసన దీక్ష సోమవారం కొనసాగింది. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అందించి, దాతర్‌పల్లిలో పునరావాసం కల్పించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దీరావత్ శంకర్, ఉపసర్పంచ్ మంక్యానాయక్, బిచ్యానాయక్, రవికాంత్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

భువనగిరిటౌన్ : పట్టణంలోని జగదేవ్‌పూర్ రోడ్డులో ఆర్‌కే ఆస్పత్రి, చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఆర్‌కే ఆస్పత్రి, చావా ఫౌండేషన్ అధినేతలు చావా రాజ్‌కుమార్, చావా లింగారావు ప్రారంభించారు. కార్యక్రమంలో అనురాధ, పృథ్వీరాజ్, ఆకృతి, తారక్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు రూ. 10వేల పింఛన్ ఇవ్వాలి

భువనగిరిటౌన్ : దివ్యాంగులకు రూ. 10వేల పింఛన్ ఇవ్వాలని ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలో సోమవారం ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పింఛన్ పెంచాలన్నారు. ప్రతి నెల 5వ తేదీ లోపు పింఛన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సురుపంగ ప్రకాశ్, కాటెపల్లి రజిత, కొత్త లలిత, ఇంజ పద్మ, సరిత, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఒలింపియాడ్‌లో విద్యార్థుల ప్రతిభ

చౌటుప్పల్ : సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన సైన్స్ ఒలంపియాడ్ జాతీయ స్థాయి పోటీల్లో మండల పరిధిలోని ఎల్లంబావి గ్రామంలోని ప్రగతి హైస్కూల్ విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సోమవారం పాఠశాల ప్రిన్సిపల్ ఎస్‌డీ. సయ్యద్, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

అలైన్‌మెంట్ మార్చాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న రైతులు

వలిగొండ : ట్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చించాలని కోరుతూ ల ట్రిబుల్ ఆర్లో నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న మండలంలోని వర్కట్‌పల్లి, గోకారం గ్రామాల రైతులు సోమవారం బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, నాగవల్లి వెంకటయ్య, జనార్దన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేశం, యాదగిరి, దశరథ గౌడ్, మల్లారెడ్డి సత్యనారాయణ, అనిల్ కుమార్, ఇంద్ర శేఖర్ రెడ్డి, నరేష్, వెంకటయ్య పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు..

రాజాపేట : మండలంలోని బొందుగుల గ్రామ పరిధిలోని 566, 567, 577, 526 తదితర సర్వే నంబర్లలోని వ్యవసాయ భూములకు వెళ్లేందుకు దారి లేకుండా చేయొద్దని కోరుతూ పలువురు రైతులు సోమవారం తహసీల్దార్ రవికుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మచారి, గౌతమకృష్ణ, రవీందర్ రెడ్డి, భారతమ్మ, మధు, రఘుఉత్తం రెడ్డి, వెంకటకృష్ణరెడ్డి, యాదగిరి, ప్రమీల, పాండు, రాజు పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేకు..

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని 9వ వార్డు అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ వార్డు కౌన్సిలర్ దండ హిమబిందు ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, దండ అరుణ్‌కుమార్, అనిల్, శ్రీరాములు, రెడ్డమోని మల్లేష్, బలరాంరెడ్డి, రామదాసు, భాస్కర్‌రెడ్డి, బాలకృష్ణ, సైలాబ్, నర్సింహ, సైదులు, సత్యం, లింగస్వామి, జంగయ్య, సాయి, బాలకృష్ణ పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మోత్కూరు : కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు రాదారపు మల్లేష్ అన్నారు. పల్లె పల్లెకు ఓబీసీ- ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పనకబండ గ్రామంలో సోమవారం ఆ సంఘం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో నల్లబోగుల వెంకన్న, నాయకులు బత్తిని మల్లేష్, బత్తిని జయరాములు, వీరస్వామి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

చెరువుకు మరమ్మతులు కరువు

- ఏడాది క్రితం కుర్రారం చెరువు మత్తడికి గండి
- అలుగు రాళ్లు కూలి పూర్తిగా ధ్వంసం
- మరమ్మతులు చేయాలని వేడుకోలు

రాజాపేట : ఏడాది క్రితం కూలిన చెరువు అలుగుకు మరమ్మతులు కరువయ్యాయి. గతేడాది కురిసిన భారీ వర్షాలకు మండల పరిధిలోని కుర్రారం గ్రామంలోని పెద్దచెరువు అలుగుకు గండి పడింది. దీంతో చెరువు అలుగు 10మీటర్ల మేర ధ్వంసం కావడంతో నీరంతా వృథాగా పోయింది. నీటి ప్రవాహానికి అలుగు రాళ్లు సైతం కూలిపోయాయి. అలుగు కూలి ఏడాది గడుస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తగ్గిన సాగు విస్తీర్ణం..

మండల పరిధిలో కుర్రారం గ్రామ చెరువే అతిపెద్దది. చెరువు శిఖం సుమారు 70 నుంచి 80 ఎకరాల విస్తీర్ణం ఉంటుంది. మత్తడి పొడవు సుమారు 30 మీటర్లు ఉంటుంది. చెరువు నిండితే సుమారు 500 ఎకరాలకు నీటి కొరత ఉండదు. గతేడాది అలుగుకు గండి పండడంతో నీరంతా వృథాగా పోయింది. చెరువులోని నీరు ఖాళీ అవడంతో ఈ ఏడాది సాగు విస్తీర్ణం తగ్గిపోయింది. చెరువులో నీరు లేకపోవడంతో బోయవారు సైతం చేపలు పెంచ లేక నష్టపోయారు.



ధ్వంసమైన కుర్రారం చెరువు అలుగు

2010లో తెగిన చెరువు కట్ట..

2010 అక్టోబర్‌లో కుర్రారం చెరువు కట్టకు గండి పడింది. తెగిన కట్టకు కొన్ని సంవత్సరాల పాటు మరమ్మతులు చేపట్టకపోవడంతో వర్షపు నీరు వృథాగా పోయింది. కాగా 2013లో కట్ట మరమ్మతుల కో సం అప్పటి ప్రభుత్వం రూ. 1కోటి 8లక్షలు మంజూరు చేయడంతో కట్టకు మరమ్మతులు చేశారు. అయితే మరమ్మతులు చేపట్టిన నాటినుంచి నేటి వరకు కట్టపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో గతేడాది చెరువు అలుగుకు గండి పడిందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఐబీ అధికారులు చెరువును సందర్శించి మరమ్మతులు చేపడుతామని హామీ ఇచ్చి ఏడాది గడుస్తున్న ఎటువంటి మరమ్మతు పనులు చేపట్టలేదని పలు వురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అ ధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వర్షాకాలం రాకముందే మరమ్మతులు చేయాలని రైతులు కోరుతున్నారు.

మరమ్మతులు చేపట్టాలి



గతేడాది కురిసిన వర్షాలకు చెరువు అలుగుకు గండి పడింది. దీంతో చెరువులోని నీరంతా వృథాగా పోయింది. ఈ యేడాది చెరువు చుక్క నీరు లేక రైతుల సాగు విస్తీర్ణం తగ్గిపోయింది. అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి చెరువు అలుగుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నాం.

– రావి కొండల్‌రెడ్డి, కుర్రారం

పట్టించుకోవడం లేదు



చెరువు అలుగు పూర్తిగా ధ్వంసమై ఏడాది అవుతున్న ఎవరూ పట్టించుకోవడం లేదు. గతేడాది చెరువు అలుగుకు గండిపడడంతో ఆయకట్టు రైతులు పూర్తిగా నష్టపోయారు. ఇప్పటికైనా చెరువు అలుగు మరమ్మతులకు నిధులు కేటాయించి మరమ్మతులు చేయించాలని కోరుతున్నాం.

–పెంటపర్తి రాజిరెడ్డి, కుర్రారం

ఘనంగా ఓంకారేశ్వరస్వామి రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న గ్రామస్తులు

చౌటుప్పల్ : మండల పరిధిలోని ఎస్.లింగోటం గ్రామంలోని ఓంకారేశ్వరస్వామి రథోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల సునితాశ్రీకాంత్, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, ఉప సర్పంచ్ గంగాపురం గంగాధర్, నాయకులు డిల్లీ మాధవరెడ్డి, చెన్నగోని వెంకటేశం, ఉప్పు కృష్ణ, ఆనంద్, లింగస్వామి, వనం మహేందర్, తూర్పింటి యాదయ్య, చేగూరి స్వాతి, వసంత పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలి



మహా సభల వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు

యాదగిరిగుట్ట: ఈ నెల 25, 26, 27వ తేదీల్లో ఆలేరు పట్టణంలో నిర్వహించనున్న అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐఎల్‌ఎం న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల భిక్షపతి, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు కళ్లెపు అడవయ్య అన్నారు. పట్టణ కేంద్రంలో సోమవారం మహా సభలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరగనున్న రాష్ట్ర మహా సభలకు రైతు కూలీ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి, నేరేడు స్వామి, మరజోడు సిద్ధేశ్వర్, పంజాల మురళి, మామిడాల బాలమల్లేష్, బూస శ్రీశైలం, బూడిద శ్రావణ్, బరిగే శివ, లక్ష్మయ్య, ఎలగండుల సిద్దులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి : ప్రభుత్వ విప్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీత

వలిగొండ : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి గ్రామాలను అభివృద్ధి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రమేశ్, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమాబాల్ నర్సింహ, పీఏసీఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి, ఎంపీడీఓ గీతారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ప్రదీప్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

బీబీనగర్: గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ అన్నారు. సోమవారం నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయమన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాలను అభివృద్ధి చేయాలన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ గణేష్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీవాణి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బాలచందర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రవికుమార్ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదతరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక



మాట్లాడుతున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని జిబ్లక్‌పల్లి, దంతూర్, వంకమామిడి, ధర్మారెడ్డిపల్లి కాంగ్రెస్ గ్రామ కమిటీలను సోమవారం డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశాల్లో ఎన్నుకున్నారు. జిబ్లక్‌పల్లి గ్రామ శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులుగా పగడాల నర్సింహ, ఆమనగంటి శంకర్, యూత్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులుగా ఎలుకరాజు శంకర్, నల్ల భాష, దంతూర్ గ్రామశాఖ అధ్యక్షుడిగా గోరుకంటి రవీందర్, ప్రధానకార్యదర్శిగా బోదాసు వెంకటేశ్, యూత్ అధ్యక్షుడిగా దోటి శివముత్యం, ప్రధాన కార్యదర్శిగా కొత్త చింటూ, వంకమామిడి గ్రామ శాఖ అధ్యక్షుడిగా మచ్చ కృష్ణ, ప్రధానకార్యదర్శిగా మూసుకుంట్ల ధన్‌రాజ్, ధర్మారెడ్డిపల్లి గ్రామశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులుగా కొమిరె విజయ్, రత్నం లింగస్వామి, ఇంద్రియాల యూత్ అధ్యక్షుడిగా మొగిలిపాక అనిల్‌కుమార్‌ను నియమించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు చిన్నలచ్చి లింగస్వామి, బొడిగె శంకరయ్యగౌడ్, ఉపసర్పంచ్ జింక జంగయ్య, మండలకోర్‌కమిటీ నాయకులు పాక మల్లేశ్, వెంకటేశం, మర్రి నర్సింహారెడ్డి, సామ మోహన్‌రెడ్డి, రాఘవరెడ్డి, ఉప్పునూతుల వెంకటేశం, అనిరెడ్డి జగన్‌రెడ్డి, తోట శ్రీనివాస్, భారత లవకుమార్, భూపాల్‌రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, జితేందర్ రెడ్డి, టింగిల్‌కార్ వెంకటేశం, శివ, బోదాసు ఈదయ్య, ఆనంద్, తోట బాబు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌యూఐ నాయకుల అరెస్ట్

తుర్కపల్లి : మండల కేంద్రం నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి కాన్వాయ్‌ను ఎన్‌ఎస్‌యుఐ నాయకులు అడ్డుకుంటారనే సమాచారంతో సోమవారం ఎన్‌ఎస్‌యూఐ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది నిఖిల్ గౌడ్, బద్రి సాయి, పల్లపు మహేష్, శివ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఆలేరు రూరల్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఆలేరు రూరల్ : ఆలేరు జెడ్పీ హైస్కూల్ 1976–77 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం ఇమ్మడి నర్సింహా రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం చదువులు చెప్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రూరల్ రిటైర్డ్ జేసీ రావుల మహేందర్, వెంకట్ రెడ్డి, బాల నర్సయ్య, మోహన్ కుమార్,రఘు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధే ధ్యేయం

చౌటుప్పల్ : ముత్యాలమ్మ ఆలయ అభివృద్ధే ధ్యేయమని ఆలయ కమిటీ అధ్యక్షుడు సందగళ్ల సతీష్‌గౌడ్ అన్నారు. పట్టణ కేంద్రానికి చెందిన చింతకింది శ్రీనివాస్ సహకారంతో సోమవారం ఆలయంలో నూతన బోరు వేయించారు. కార్యక్రమంలో ఎరుకల మల్లేష్, బొంగు రమేష్, శివప్రసాద్, సిద్దు, నాగరాజు, అర్జున్, సన్నీ పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

భూదాన్‌పోచంపల్లి : మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ బాలశంకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.


రాయితీ బస్‌పాస్‌లను సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరి : దివ్యాంగులు బస్‌పాస్‌లను సద్వినియోగం చేసుకోవాలని యాదగిరిగుట్ట డిపో అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్ అన్నారు. టీఎస్‌ఆర్టీసీ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని కూనూరు గ్రామంలో దివ్యాంగులకు రాయితీ బస్‌పాస్ మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు దివ్యాంగులకు బస్‌పాసులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పాశం శివానంద్, ఆర్టీసీ సిబ్బంది అన్వర్ పాష, కౌంటర్ ఇన్‌చార్జ్ సుదీర్ కుమార్, వెంకటేష్, కానుగంటి శ్రీనివాస్, శివకుమార్, అశోక్, పాక వెంకటేశం పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

ఆత్మకూరు(ఎం): ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉప్పల ముత్యాలు అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయక పోవడంతో దళారులకు ధాన్యం అమ్మి రైతులు నష్ట పోతున్నారన్నారు.

రైల్వే అండర్‌పాస్ పనులు పూర్తి చేయాలి



ఆలేరు రూరల్ : దీక్షలో పాల్గొన్న బీజేపీ మహిళా నాయకురాళ్లు

ఆలేరురూరల్ : రైల్వే అండర్‌పాస్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష సోమవారం 12వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అండర్‌పాస్ పనులు పూర్తి కాకపోవడంతో పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళ మోర్చా మండల అధ్యక్షురాలు గంధమల్ల రమాదేవి, చింతకింది కీర్తి, టౌన్ ఉపాధ్యక్షురాలు విజయ లక్ష్మి, శారధ, భవిత, లక్ష్మి, మంజుల, పద్మ, రమ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యం

మోత్కూరు : అంధత్వ నివారణే లక్ష్యంగా ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీటీసీ గోరుపల్లి శారదసంతోష్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అనాజిపురం గ్రామంలో క్లస్టర్ రైతు భవనంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు ప్రజలు కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పల్ల లక్ష్మమ్మ, డాక్టర్ ఎం.హేమంత్‌కుమార్, పీహెచ్‌ఎస్ టి.కె.ఆర్.లక్ష్మి, ఏఎన్‌ఎం, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఇంద్రియాల గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, సర్పంచ్ దొడ్డి అలివేలుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధత్వ నివారణకు ప్రభుత్వం కంటివెలుగు పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఉడుతల సాయిరాం, నోముల మాధవరెడ్డి, పెద్దిరెడ్డి యాదగిరి, జంగయ్య, వైద్యాధికారిణి ఉమారాణి, క్యాంపు కోఆర్డినేటర్ లక్ష్మణ్‌బాబు, నవీన్‌కుమార్, డీఈఓ ప్రణతి, పంచాయతీకార్యదర్శి శివ తదితరులు పాల్గొన్నారు.



మోత్కూరు : కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ గోరుపల్లి శారద



భూదాన్‌పోచంపల్లి : కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి

అడ్డగూడూరు : కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ దర్శనాల అంజయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కుక్కునూరి జ్యోతి, ఎంపీడీఓ చంద్రమౌళి, మండల వైద్యాధికారి ప్రవీణ్ పాల్గొన్నారు.



అడ్డగూడూరు : కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ దర్శనాల అంజయ్య

అన్ని వసతులతో కళాశాల మైదానాన్ని తీర్చి దిద్దుతా

భువనగిరి : అన్ని వసతులతో పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానాన్ని తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పీఈటీలు, స్పోర్ట్స్ అసోసియేషన్ నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించేలా మైదానాన్ని తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ కోల్పుల అమరేందర్, జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి ధనుంజయ్య, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ కిష్టయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, శెట్టి బాలయ్య యాదవ్, వివిధ స్పోర్ట్స్ అసోసియేషన్ నిర్వాహకులు నాతి కృష్ణమూర్తి, కోనేటి గోపాల్, స్వామిరాజ్, పాండు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



పూజలు చేస్తున్న బీర్ల అయిలయ్య

బొమ్మలరామారం : ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం మండలంలోని రంగాపూర్ గ్రామంలో నిర్వహించిన బంగారు మైసమ్మ పండుగలో ఆయన పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లేష్, మర్రి ఆగం రెడ్డి, రామిడి జంగారెడ్డి, యావపూర్ రాజు నాయక్,మైలారం ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బీజేపీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్, పడాల శ్రీనివాస్, పాల్గొని పూజలు చేశారు. సర్పంచ్ రామిడి ప్రభాకర్ రెడ్డి రంగారామాగౌడ్, రవిశంకర్, పాండు డాక్టర్, బుడిద రాజు గౌడ్, ఝెల్లలం శ్రీధర్ రెడ్డి,భీమిరి రాజు, పరిధ మహేష్, జైహింద్ నాయక్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గాయత్రీ కళాశాలలో స్కిల్ అండ్ నాలెడ్జ్ ప్రోగ్రాం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీగాయత్రి డిగ్రీ కళాశాలలో సోమవారం రుబికన్ ఆధ్వర్యంలో స్కిల్ అండ్ నాలెడ్జ్ ప్రోగ్రాం నిర్వహించారు. విద్యార్థులకు స్కిల్స్, కమ్యూనికేషన్, కోడింగ్ స్కిల్స్, జీవన నైపుణ్యం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఒత్తిళ్లను తట్టుకునే పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బండారు మయూర్ రెడ్డి, కరస్పాండెంట్ బీమిడి సుభాష్‌రెడ్డి, ప్రిన్సిపల్ ఆంజనేయులు, అనంతచారి, హరికృష్ణ, సంతోష్, శ్రీను, అనూష, జ్యోతి, సంధ్య, మల్లికార్జున్, తిరుమలేష్, రాజేష్, రూప తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర సంఘం మండల అధ్యక్షుడిగా దుర్గయ్య

వలిగొండ : వడ్డెర సంఘం మండల అధ్యక్షుడిగా మండలంలోని గోకారం గ్రామానికి చెందిన ఓర్సు దుర్గయ్యను నియమిస్తూ వడ్డెర సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లపు సమ్మయ్య సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దుర్గయ్య మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

అసంఘటిత కార్మిక సంఘం మండల అధ్యక్షుడిగా మొగులయ్య

యాదగిరిగుట్ట: కాంగ్రెస్ అనుబంధ అసంఘటిత కార్మిక సంఘం మండల అధ్యక్షుడిగా బాకీ మొగులయ్యను నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండు నర్సింహా గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన అసంఘటిత కార్మికుల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బందారపు భిక్షపతి గౌడ్, కానుగురి సత్యనారాయణ, ఇంజ రాజేందర్, కోట దేవేందర్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

వెల్లంకిలో ‘బలగం’ ప్రదర్శన



బలగం సినిమా వీక్షిస్తున్న గ్రామస్తులు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో ఇడెం స్వరూప స్మారక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం బలగం సినిమాను ప్రదర్శించారు. సినిమాను తిలకించడానికి ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. సినిమా ప్రదర్శనను ఏర్పాటు చేసిన ట్రస్ట్ చైర్మన్ ఇడెం శ్రీనివాస్‌ను గ్రామస్తులు అభినందించారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని బాహుపేట గ్రామంలో బలగం సినిమాను సోమవారం రాత్రి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుండె పద్మ, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, బీఆర్‌ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు కవిడె మహేందర్, కుండె క్రాంతి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : మండలంలోని దాచారం గ్రామానికి చెందిన అవిలయ్య మృతి చెందాడు. మాజీ సర్పంచ్ కడమంచి వస్తాద్ సోమవారం అవిలయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు రూ.3 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో రైతు గ్రామ కోఆర్డినేటర్ అండెం రాజిరెడ్డి, నాయకులు జిలకర యాదగిరి, సాదుల నర్సింహ్మా, మాతంగి మల్లయ్య, నరేందర్, చిల్లర వీరయ్య, మాజీ సర్పంచ్ జినుకల మల్లయ్య, చంద్రశేఖరాచారి, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న ఆదర్శప్రాయుడు

వలిగొండ : సర్దార్ సర్వాయి పాపన్న అందరికీ ఆదర్శప్రాయుడని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. మండలంలోని కేర్చిపల్లిలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆదివారం రాత్రి ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి పాపన్నగౌడ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుడుసూదగాని హరిశంకర్ గౌడ్, సర్పంచ్ మద్దెల మంజుల, పంజాల జెహింద్ గౌడ్, పంజాల శ్యామ్ గౌడ్, లోడె మల్లయ్య, కొల సత్తయ్య, వెంకట్ రెడ్డి, ఎమ్మె లింగస్వామి, రమేశ్, మొగుళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణను జయప్రదం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

యాదగిరిగుట్ట రూరల్: ఈ నెల 14న మండలంలోని కాచారం గ్రామంలో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్, షాహిద్ భగత్‌సింగ్ విగ్రహావిష్కరణను జయప్రదం చేయాలని సర్పంచ్ కొండం అరుణ అశోక్ రెడ్డి అన్నారు. సోమవారం గ్రామంలో విగ్రహావిష్కరణలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎడ్ల సుగుణ రామిరెడ్డి, దేవయ్య, బేజాడి కుమార్, మల్లయ్య, పెంటారెడ్డి, ఆంజనేయులు, రాజు, సిద్దులు, శ్రీనివాస్, బాబు, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

భగత్‌సింగ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



భూమి పూజ చేస్తున్న నాయకులు

గుండాల : మండలంలోని రామారం గ్రామంలో భగత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించతలపెట్టిన భగత్‌సింగ్ విగ్రహ నిర్మాణానికి సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, రంగారెడ్డి, రాఘవన్, ఆంజనేయులు, నర్సిరెడ్డి, రమేష్, మహేష్, కొండల్‌రెడ్డి, భిక్షపతి గౌడ్, మాజీ సర్పంచ్ సత్తయ్య పాల్గొన్నారు.

పూలే ఆశయసాధనకు కృషి చేయాలి

భువనగిరిటౌన్ : జ్యోతిరావు పూలే ఆశయసాధనకు యువత కృషి చేయాలని టీపీసీసీ సభ్యుడు తంగళ్లపల్లి రవికుమార్ కోరారు. పూలే జయంతి పురస్కరించుకుని ముద్రించిన టీ షర్టులను సోమవారంజ్యోతిరావు పూలే విగ్రహం వద్ద విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్‌రావు, వెంకటేశం, రావుల రాజు, నర్సింహస్వామి, బాలరాజు, పచ్చర్ల జగన్‌మోహన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.